
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 12-09-2025
Medchal - Malkajgiri | Friday 12-09-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 107 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 107 | Pages : 8 | ₹: 5

## గ్రేట్ మేడమ్..

ఆమెకు ఇది మెడల్ గెలిచే పోటీ కాదు. ప్రాణాలను కాపాడే పోరాటం. గత నాలుగు నెలల్లో, జ్వాల ఒక అరుదైన, హృదయాన్ని కదిలించే సేవ చేసింది. తన బిడ్డకు పాలు తాగించిన తర్వాత మిగిలిన చనుబాలను ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పుట్టిన శిశువులకు దానం చేస్తోంది. తల్లి అయిన తర్వాత గత నాలుగు నెలల్లో 30 లీటర్ల పాలు డొనేట్ చేసింది. ప్రస్తుతం రోజుకు 600 ml ఇతర పిల్లల కోసం పంపుతుంది. ఈ నిర్ణయం ఆమె మనసు ఎంత విశాలమో తెలియజేస్తుంది. పుట్టిన వెంటనే తల్లి పాలు అందని శిశువుల కోసం.. తల్లి అనారోగ్యం, ప్రసవ సమస్యల కారణంగా పాలివ్వలేని పరిస్థితుల్లో ఉన్న చిన్నారుల కోసం, ఈ పాలు నిజంగా అమృతం అనే చెప్పాలి. 2021 ఏప్రిల్ 22న నటుడు విష్ణు విశాల్ ను పెళ్లాడింది గుత్తా జ్వాల. నాలుగేళ్ల తర్వాత అదే రోజు పాపకు ఈ దంపతులు జన్మనిచ్చారు. కాగా తాజా నిర్ణయంపై గుత్తా జ్వాలపై నెటిజన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.



# భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం



జయభేరి, న్యూఢిల్లీ సెప్టెంబర్ 11:

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా సెప్టెంబర్ 12న బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఆ మేరకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామ చేయడంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ . ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి పోటీకి దిగారు. 9న జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ మరికొన్ని గంటల్లో రాజీనామా చేయనున్నట్టు తెలుస్తోంది.

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు



### ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా నిబంధనలను తరచూ ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురువారం ఒక లేఖ రాసింది. రాహుల్ గాంధీ భద్రత విషయంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఇందులో స్పష్టమైన సూచనలు చేసింది.రాహుల్ గాంధీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను సీఆర్పీఎఫ్ కల్పిస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన ఈ భద్రతా వలయంలో ఉన్నప్పటికీ, ఆయన తన విదేశీ ప్రయాణాల వివరాలను భద్రతా సంస్థలకు ముందుగా తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపించాయి. ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, యూకే, మలేషియా వంటి దేశాల్లో వ్యక్తిగత, రాజకీయ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు వెళ్లే ముందు ఆయన భద్రతా సిబ్బందికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌తో పాటు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీకి నేరుగా ఒక లేఖ రాసి,

...మిగతాది 2 లో



# రైల్వే ప్రాజెక్టలపై సీఎం సమావేశం

**రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని సూచించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనను వివరించాను. అదే విధంగా రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను వివరించారు. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కోసం కొత్తగా రైల్వే కనెక్టివిటీ అంశాన్నీ పరిశీలించాలని కోరాను. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్ తో పోలిస్తే కొత్త లైన్ తో దూరం కూడా తగ్గుతుంది. వీటన్నింటి పై నిర్దుష్ట ప్రణాళికలతో, కేంద్రంతో సమన్వయంతో ముందుకు వెళ్దామని సూచించారు.**

జయభేరి, హైదరాబాద్:

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని సూచించారు.

తెలంగాణలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల విషయాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రైల్వేతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి తోడ్పడే ప్రత్యేక రైల్వే లైనుతో పాటు పలు ప్రాజెక్టులను వివరించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు

...మిగతాది 2 లో



# లోకేష్ 2.0

## అన్ని పనుల్లో స్పష్టమైన మార్పు

జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 11:

ఏపీ మంత్రి నారా లోకేష్ లోస్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఆయన పనితీరులో సమూల మార్పులు రావడం విశేషం. రాష్ట్ర మంత్రిగా ఉంటూ బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తేగలుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నారు. కేంద్ర పెద్దలతో తరచూ మాట్లాడుతున్నారు. అదే సమయంలో రాజకీయంగా సొంత పార్టీని ఒంటి చేత్తో నడపగలుగుతున్నారు. చంద్రబాబు పూర్తిగా పాలనపై దృష్టి పెట్టేలా.. మిగతా వ్యవహారాలను అన్నీ తానై చూస్తున్నారు నారా లోకేష్. మరోసారి డేరింగ్ స్టెప్ వేశారు నారా లోకేష్. కూటమి ప్రతిష్టాత్మకంగా అనంతపురంలో నిర్వహిస్తున్న 'సూపర్ సిక్స్ సూపర్ హిట్ ' కార్యక్రమానికి దూరంగా

...మిగతాది 2 లో

# సుప్రీంకోర్టు తీర్పుపై అప్పీల్ కు టీజీపీఎస్సీ?

*గుదిబండలా మారిన గ్రూపు 1 పరీక్షలు!*

*తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ ఒక్క నియామకం లేదు?*



జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 11 :

గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని హైకోర్టు సింగిల్ జడ్జి తాజాగా తీర్పు ఇచ్చిన విషయం పాఠకుల కు తెలిసిందే. పునర్ మూ ల్యాంకనం చేయలేకపోతే పరీక్షలను రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని కోర్టు తీర్పు వెల్లడించింది... ఈ తీర్పుపై అప్పీలుకు వెళ్లాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. టీజీపీఎస్సీ గురువారం న్యాయనిపుణులతో ఈ విషయంపై చర్చించింది. ఆ తర్వాత టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సర్కారుకి రిపోర్టు పంపినట్లు సమాచా రం.సర్కారు అనుమతి

...మిగతాది 2 లో



# కవిత చేసిన గాయానికి మందేది

**బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ తరువాత కవిత ఎపిసోడ్ ముగిసినట్లేని ఆ పార్టీ ముఖ్యనేతలు భావిస్తున్నారా.. అలా కాకుంటే మరి కవిత చేసిన ఆరోపణలపై నేటికీ ఎందుకు స్పందిలేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సరిగ్గా పది రోజుల క్రితం కవిత మీడియా సమావేశం ఏర్పాటు చేసి, హరీష్ రావుపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.**

జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 11:

కాలేశ్వరంలో అవినీతికి కారణం అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీషన్ రావే, అక్రమంగా డబ్బు సంపాదించకపోతే, 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేలకు ఫండింగ్ ఎలా చేశారాంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ ఆరోపణల సమయంలో హరీష్ రావు విదేశాలలో ఉన్నారు. తిరిగి ఇండియా వచ్చిన తరువాత కవిత వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తారని పొలిటికల్ సర్కిల్ లో గట్టి టాక్ నడించింది. కానీ కవిత చేసిన అవినీతి ఆరోపణల పై హరీష్ రావు ఒక్కమాట మాట్లడలేదు. హరీష్ రావు, ఎంపీ సంతోష్ వల్లనే కేసీఆర్ సిబిఐ విచారణ ఎదుర్కోబోతున్నారని, ఇంకా పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అని మాట్లడితే, తనకేం పట్టనట్లుగా హరీష్ రావు ఎందుకు వ్యవహరించారనేది నేటికీ సమాధానం లేని ప్రశ్నగా మిగిలింది. హరీష్‌రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారనే విమర్శలకు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రైల్వే ప్రాజెక్టలపై సీఎం సమావేశం

చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్‌మెంట్ ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం తయారు చేసిందన్నారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా ఒకటిన్నర కిలోమీటరు దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్‌ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్ చెన్నై, హైదరాబాద్ బెంగుళూరు హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్‌మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కి.మీ మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. వికారాబాద్ కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని, దీంతో పాటు గద్వాల డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్ జిల్లాలో రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని చెప్పారు. కాజీపేట జంక్షన్‌లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై అప్పీల్ కు టీజీపీఎస్సీ?

ఇచ్చాక టీజీపీఎస్సీ రివ్యూ పిటిషన్ దాఖలు చేసే ఛాన్స్ ఉంది. గ్రూప్1 ఫైనల్ లిస్ట్‌లో ఉన్న అభ్యర్థులు కూడా సింగిల్ జడ్జి ధర్మాసనం తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.తమకు ఉద్యోగాల నియామక పత్రాల అందజేత మాత్రమే మిగిలి ఉన్న సమయంలో తీర్పు రావడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. వారు డివిజన్ బెంచ్‌కు వెళ్లే అవకాశం ఉంది... అక్కడ తమకు అనుకూలం గా తీర్పు రాకపోతే సుప్రీం కోర్టుకు సైతం వెళ్తామని భావిస్తున్నారు. గ్రూప్1 పరీక్ష ఫలితాలపై వచ్చిన తీర్పుతో గ్రూప్2, గ్రూప్3 పోస్టుల నియామకాలపైనా ప్రభావం పడనున్నట్లు తెలుస్తోంది.ఎందుకంటే, గ్రూప్1 పోస్టులు భర్తీ చేశాకే గ్రూప్2, గ్రూప్3 పోస్టులు భర్తీ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ కూడా ఆలస్యం కానుంది..

**నిరుద్యోగుల్లో మళ్ళీ నిరాశే!**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మూల కారణాల్లో కీలకమైనది ఉద్యోగాలు. దీనికోసం సాగిన ఉద్యమంలో అనేక మంది యువత తమ ప్రాణాలను పణంగా పెట్టారు. ఎట్టకేలకు రాష్ట్రాన్ని సాధించుకున్నా.. గడచిన 11 ఏళ్లలో గ్రూప్1 నియామకాలు ఒక్కసారి కూడా జరగకపోవడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. 2012లో ఉమ్మడి రాష్ట్రం లో ఇచ్చిన నోటిఫికేషనే చివరిది. ఆ తర్వాత స్వరాష్ట్రంలో ఒక్కసారి కూడా ఈ ప్రక్రియ పూర్తికాలేదు. 2022లో తొలిసారి గ్రూప్1 నోటిఫికేషన్ వేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 503 పోస్టుల భర్తీ కోసం ప్రకటన విడుదల చేయగా.. 2.86 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 25,050 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. తుది పరీక్ష పూర్తికాకముందే పేపర్ లీకేజీ కుంభకోణం బయటపడింది. పరీక్ష రద్దయింది. అనంతరం 2023లో రెండోసారి నోటిఫికేషన్ ఇచ్చారు. జూన్11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు 2.33 లక్షల మంది హాజరయ్యారు. కానీ, బయోమెట్రిక్ తీసుకోలేదన్న కారణాలతో పరీక్షల ను హైకోర్టు రద్దుచేసింది. రెండుసార్లు పరీక్షలు రద్దవడంతో 2023 ఆఖర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేశారు. కొత్తగా 2024లో మూడోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. అంతకుముందున్న 503 పోస్టులకు అదనంగా మరో 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 4.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 3.02 లక్షల మంది ప్రిలిమ్స్ పరీక్షలకు హాజరయ్యారు. 31,382 మంది మెయిన్స్ కు అర్హత సాధించారు. వీరిలో నుంచి తుది జాబితా ప్రకటించి ఫలితాలు విడుదల చేశారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయింది. నియామక పత్రాలు ఇవ్వాల్సిన తరుణంలో విషయం మళ్లీ కోర్టుకు వెళ్లింది. పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ నిర్లక్ష్యంపై కోర్టు తీవ్రస్థాయి లో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫలితాలను రద్దు చేసింది.

## రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు

దీనిని 'తీవ్రమైన అంశం'గా పరిగణించాలని సూచించింది. 'యెల్లో బుక్' ప్రోటోకాల్ ప్రకారం, ఉన్నత స్థాయి భద్రత పొందే వ్యక్తులు తమ ప్రయాణ వివరాలను, ముఖ్యంగా విదేశీ పర్యటనల షెడ్యూల్‌ను అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) బృందానికి తప్పనిసరిగా అందించాలి. దీనివల్ల ఆయా దేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది. అయితే రాహుల్ గాంధీ ఈ నిబంధనను పదేపదే ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతా వ్యవస్థను బలహీనపరుస్తుందని సీఆర్పీఎఫ్ తన లేఖలో పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరింది.ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దేశంలోని కీలక నేతల్లో ఒకరైన రాహుల్ గాంధీ భద్రత విషయంలో కేంద్ర బలగాలు నేరుగా పార్టీ అధ్యక్షుడికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

## కవిత చేసిన గాయానికి మందేది

హరీష్ రావు నుంచి కౌంటర్ వస్తుందని ఆశించినా ఆ ఊసే లేదు. పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసిన తరువాత రోజు కూడా ఏమాత్రం టార్గెట్ హరీష్ ఎక్కడా గురితప్పలేదు. తాను పార్టీలో ట్రబుల్ షూటర్ కాదు , బబుల్ షూటర్ అంటూ రెచ్చిపోయారు కవిత. ఎంపీ సంతోష్ దళితులపై దాడులు చేయించి, లబ్ధిపొంది, నిందలు మాత్రం కేటీఆర్ పై వేశారని సంతోష్ పై చేసిన విమర్శలకు ఎంపీ సంతోష్ నుంచి ఉలుకూ పలుకూ లేదు. ఇలా వీరిద్దరూ మాట్లడలేదు సరే, అన్న కేటీఆర్ స్పందిస్తారని ఊహిస్తే , ఆయన కూడా కవితపై వేటు పార్టీ సమష్టి నిర్ణయం అంటూ ఒక్క ముక్కలో తేల్చేశారు. ఇలా పార్టీలో కేసీఆర్ తరువాత అంతటి చరిస్మా కలిగిన హరీష్ రావును గుక్కతిప్పకుండా అవినీతి అస్త్రాలు సంధిస్తే, ఏ ఒక్కరూ కవిత ఆరోపణలను ఖండించడం చేయలేదు. ఇదే విమర్శలు బీఆర్ఎస్ పార్టీలో మరో నేత చేసుంటే, అధికార పార్టీ ఆరోపించి ఉంటే , ఇంత మౌనం ఉండేవారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హరీష్ రావు అవినీతి చేసారని తన తండ్రికి అనేకసార్లు చెప్పానని కవిత అంటోంది. అలా కూతరు చెప్పినా అల్లుడిని సమర్థిస్తూ వచ్చారంటే , ఆ అవినీతిలో కేసీఆర్ కు వాటా లేకుండా ఉంటుందా అనే టాక్ పొలిటికల్ సర్కిల్ లో బలంగా వినిపిస్తోంది.ఇప్పటికే బిఆర్ఎస్‌పై కుటుంబ పార్టీ అనే ముద్ర ఉంది. ఇప్పుడు కవిత ఎపిసోడ్‌లో ఆశించిన స్థాయిలో హరీష్‌రావు, ఎంపీ సంతోష్ , కేటీఆర్ స్పందించక పోవడంతో మనం మనం బరంపురం అనే సామెతను గుర్తు చేస్తున్నట్లుందట. అవినీతి అధికారులను ప్రోత్సహించారు, ఎమ్మెల్యేలకు ఫండింగ్ ఇచ్చారు, నా ఓటమికి కుట్ర పన్నారు, రేవంత్ రెడ్డితో కలసి విమానంలో ప్రయాణించినప్పుడే హరీష్ రావు వెన్నుపోటు బయటపడింది, దళితులపై దాడులలో కేటీఆర్‌ను ఇరికించారు, ఇలా అనేక ఆరోపణలు నేటికీ బిఆర్ ఎస్‌ను కవిత రూపంలో వెంటాడుతున్నాయి. కవిత గీత దాటారని వేటు వేశారు సరే, మరి ఈ ప్రశ్నలకు సమధానం చెప్పక్కర్ల లేదా? అలా వదిలేస్తే కొన్నాళ్లకు జనం కూడా లైట్ తీసుకుంటారనే భావనలోకి కేసీఆర్ వెళ్లారా? లేక కవిత వ్యాఖ్యలపై మాట్లడితే కన్న కూతురిని విమర్శించాల్సి వస్తుంది కాబట్టి మౌనం వహిస్తున్నారా అనేది సమాధానం దొరకని ప్రశ్నగా మిగిలింది. తన తండ్రితో మాట్లడి ఏకంగా 100 రోజులు దాటిందని కవిత మీడియాతో మాట్లడుతూ మనసులో మాట చెప్పేశారు. మరి కవితను వంద రోజుల నుంచి కేసీఆర్ దూరం పెట్టడానికి కారణాలు ఏవనే క్లారిటీ పార్టీ వర్గాలకు సైతం అంతుచిక్కడం లేదట. మొత్తానికి కవిత చేసిన గాయం బీఆర్ ఎస్ ను సమాధానం చెప్పుకోలేని, ప్రశ్నల రూపంలో వెంటాడటమేకాదు, అధికార పార్టీకి సైతం బ్రహ్మాస్త్రంగానే మారనుందనే వాదనలలు వినిపిస్తున్నాయి.

# భారత్ ను టార్గెట్ చేసి బాగుపడిన చరిత్రా

**అతిగా ఆశపడే ఆడది.. అతిగా ఆవేశపడే మగాడు సుఖపడినట్లు చరిత్రలోనే లేదు.. ఇది ఓ సినిమా డైలాగ్. అయితే ఈ డైలాగ్ ఇప్పుడు భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన దేశాలకు వర్తిస్తుంది. భారత్‌ను దెబ్బతీయాలని, డ్యామేజ్ చేయాలని చూసిన ఏదేశమూ బాగుపడలేదు. భారత్‌ను విమర్శించిన దేశాలు ఒక్కొక్కటిగా రాజకీయ, ఆర్థిక సంక్షోభాల్లో కూరుకుపోతున్నాయనే చర్చ ఇటీవల ఊపందుకుంది. మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, మయన్మార్, కెనడా, నేపాల్ వంటి దేశాలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నాయి.**

ట్రంప్ వ్యవహారశైలి కారణంగా అమెరికా కూడా భారత్‌తో ఘర్షణ పడుతోందని, రాబోయే రోజుల్లో అది సంక్షోభంలోకి జారుకుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.దక్షిణాసియా దేశాలైన మాల్దీవులు, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్, మయన్మార్‌లు ఇటీవలి కాలంలో రాజకీయ, ఆర్థిక అస్థిరతలతో సతమతమవుతున్నాయి. ఈ దేశాలు భారత్‌తో సంబంధాలలో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి, కొన్ని సందర్భాల్లో భారత్‌పై విమర్శలు గుప్పించాయి. ఈ సంక్షోభాల వెనుక ఆయా దేశాల అంతర్గత రాజకీయాలు, ఆర్థిక సమస్యలు, విదేశీ శక్తుల ప్రభావం కీలక పాత్ర పోషిస్తున్నాయి.2023లో అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జూ 'ఇండియా ఔట్' నినాదంతో ఎన్నికల్లో గెలిచారు. భారత సైనిక ఉనికిని తొలగించాలని డిమాండ్ చేసిన ఆయన, చైనాతో సంబంధాలను బలోపేతం చేశారు. అయితే, 2024లో ఆర్థిక సంక్షోభం, పర్యాటక రంగంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థలో ఒడిదొడుకులు మాల్దీవులను కుదిపాయి. దీంతో ముయిజ్జూ భారత్‌తో సంబంధాలను మెరుగుపరచడానికి ప్రయత్నించారు, కానీ దేశంలో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది.2024లో షేక్ హసీనా ప్రభుత్వం పతనం, విద్యార్థుల నిరసనలు బంగ్లాదేశ్‌ను రాజకీయ అనిశ్చితిలోకి నెట్టాయి. హసీనా భారత్‌తో సన్నిహిత సంబంధాలను కలిగి ఉండగా, ఆమె పతనం తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), ఇతర ఇస్లామిస్ట్ సమూహాలు చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలను బలపరిచే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ మార్పు భారత్‌కు భద్రతా సవాళ్లను, మైనారిటీ హిందువులపై దాడుల ఆందోళనను తెచ్చిపెట్టింది.2022లో ఆర్థిక సంక్షోభం శ్రీలంకను అతలాకుతలం చేసింది. గోటబాయ రాజపక్సే ప్రభుత్వం పతనం, అనుర కుమార దిస్సానాయకే నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. శ్రీలంక చైనాకు రుణబాధ్యతలు ఎక్కువగా ఉండగా, భారత్ 4 బిలియన్ డాలర్ల సహాయంతో ఆదుకుంది. దిస్సానాయకే భారత్‌తో సహకారాన్ని కొనసాగిస్తూ, చైనాతో సమతుల్యతను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. దీర్ఘకాలంగా భారత్‌తో శత్రుత్వం కలిగిన పాకిస్తాన్ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలతో సతమతమవుతోంది. 2022లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం పతనం, ఆర్థిక అస్థిరత, ఉగ్రవాద బెడద పాకిస్తాన్‌ను బలహీనపరిచాయి.




భారత్‌పై విమర్శలు, కాశ్మీర్ విషయంలో ఘర్షణాత్మక వైఖరి కొనసాగుతున్నప్పటికీ, షాంఘై సహకార సంస్థ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పాల్గొనడం, కర్తార్‌పూర్ కారిడార్ ఒప్పందం పునరుద్ధరణ వంటివి సంబంధాలలో కొంత మెరుగుదలకు సూచనలు.2021లో సైనిక తిరుగుబాటు తర్వాత మయన్మార్ అంతర్యుద్ధంలో చిక్కుకుంది. దేశంలో 14% భూభాగం మాత్రమే జుంటా నియంత్రణలో ఉంది. ఈ అస్థిరత భారత్ ఈశాన్య సరిహద్దులలో ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల రవాణా సమస్యలను తెచ్చిపెట్టింది. భారత్ మయన్మార్‌లోని తిరుగుబాటు గ్రూపులతో సంప్రదింపులు జరుపుతూ, దౌత్యపరమైన సమతుల్యతను కాపాడుతోంది.2025లో సోషల్ మీడియా నిషేధం నేపథ్యంలో జెన్-జెడ్ నిరసనలు నేపాల్‌లో ప్రధాని కేపీ.శర్మ ఓలి రాజీనామాకు దారితీశాయి. ఓలి చైనాతో సంబంధాలను బలోపేతం చేస్తూ, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ఒప్పందాలపై సంతకం చేశారు, ఇది భారత్‌తో సంబంధాలలో ఒత్తిడిని తెచ్చింది. భారత్ ఈ పరిణామాలను దౌత్యపరంగా ఎదుర్కొంటూ, నేపాల్‌తో ఆర్థిక, సాంస్కృతిక సహకారాన్ని కొనసాగిస్తోంది.అమెరికా, భారత్‌తో సంబంధాలలో ఇటీవల కొన్ని ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ పాకిస్తాన్‌లోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌పై దాడి చేయడం అమెరికా రహస్య సైనిక కార్యకలాపాలను బహిర్గతం చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. దీని ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25% అదనపు సుంకాలను విధించారని, ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతోంది. అయితే, అమెరికా రాబోయే రోజుల్లో సంక్షోభంలోకి జారుకుంటుందనే వాదనకు స్పష్టమైన ఆధారాలు లేవు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, భారత్‌తో వాణిజ్య ఉద్రిక్తతలు, దక్షిణాసియాలో చైనా ప్రభావం పెరుగుదల వంటి అంశాలు దాని విదేశాంగ విధానంపై ఒత్తిడిని తెచ్చే అవకాశం ఉంది.భారత్ తన పొరుగు దేశాలతో 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానాన్ని కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్‌కు 8 బిలియన్ డాలర్లు, శ్రీలంకకు 4 బిలియన్ డాలర్ల సహాయం, నేపాల్, మాల్దీవులతో ఆర్థిక, సాంస్కృతిక సహకారం ద్వారా భారత్ తన ప్రభావాన్ని కాపాడుకుంటోంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ద్వారా ఈ దేశాల్లో పెట్టుబడులను పెంచుతుండగా, భారత్ బిమ్‌స్టెక్, బీబీఐఎన్ వంటి సబ్-రీజినల్ సహకార వేదికల ద్వారా చైనా ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది. అమెరికాతో సంబంధాలను దృష్టిలో ఉంచుకుని, భారత్ క్వాడ్ (అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) వంటి భాగస్వామ్యాల ద్వారా దక్షిణాసియాలో స్థిరత్వాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తోంది.

## లోకేష్ 2.0

ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. నేపాల్ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న ఏపీ ప్రజలను రప్పించే బాధ్యతను తీసుకున్నారు. అందుకే ఈ సభకు వెళ్లకుండా సచివాలయం నుంచి నేపాల్ నుంచి సురక్షితంగా తెచ్చే ప్రయత్నాలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నేపాల్ లో చిక్కుకున్న ఏపీ ప్రజలను రక్షించనున్నారు నారా లోకేష్.కూటమిఅధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. సంక్షేమ పథకాలతో సైతం అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది ఏపీ ప్రభుత్వం. నిధులు సమీకరించగలిగింది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయి. ఇంకోవైపు రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల కల్పన కూడా జరిగింది. సంక్షేమ పథకాలు పట్టాలెక్కాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, అన్న క్యాంటీన్లు.. ఇలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయగలిగింది కూటమి ప్రభుత్వం. 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకం సైతం పూర్తి చేయగలిగింది. అందుకే 15 నెలల కూటమిపాలన సక్సెస్ కావడంతో అనంతపురం వేదికగా భారీ కార్యక్రమానికి ఈరోజు సంకల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే ప్రభుత్వంతో పాటు తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన నారా లోకేష్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం మాత్రం చిన్న విషయం కాదు. అయితే నేపాల్ పరిణామాల నేపథ్యంలో ఏపీ ప్రజల కష్టాలను గట్టెక్కించేందుకు లోకేష్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది.నేపాల్ పరిణామాల నేపథ్యంలో నారా లోకేష్ తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ కు నారా లోకేష్ వెళ్తారు. రియల్ టైం గవర్నెన్స్ వేదికగా ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే ఆర్టిజిఎస్ సెంటర్ కు రావాలని ఆదేశాలు జారీ చేశారు నారా లోకేష్. అక్కడ ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్ నెంబర్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించనున్నారు. నేపాల్ లో చిక్కుకున్న వారి వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వ సహకారంతో తక్షణమే వారిని రాష్ట్రానికి తీసుకురానున్నారు. అత్యంత కీలకమైన ఈ బాధ్యతను వేరే నేతలకు, మంత్రులకు అప్పగించకుండా లోకేష్ స్వయంగా పర్యవేక్షిస్తుండడం విశేషం.వాస్తవానికి విదేశాల్లో చిక్కుకునే వారిని స్వస్థలాలకు తెప్పించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది. మంత్రివర్గ ఏర్పాటు సమయంలోనే ఆ బాధ్యతలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు అప్పగించింది. అయితే ఎక్కువగా విదేశాల్లో చిక్కుకున్న వారి విషయంలో మంత్రి నారా లోకేష్ చొరవ చూపుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. విదేశాల్లో ఉండే బాధితులు ఎక్కువగా లోకేష్ ను ఆశ్రయించడం ప్రారంభించారు. లోకేష్ ను ఆశ్రయిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందని బాధితుల అభిప్రాయం. అందుకే మంగళగిరి నియోజకవర్గానికి సంబంధించి లోకేష్ గ్రీవెన్స్ సెల్ పెడితే.. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు వచ్చి అక్కడ వినతులు అందిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కేంద్రం వద్ద కూడా లోకేష్ పరపతి పెరిగింది. ప్రపంచ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సైతం నారా లోకేష్ కు సాన్నిహిత్యం ఉంది. అందుకే ఏపీకి పెట్టుబడుల వరద వస్తోంది. ఇంకోవైపు విదేశాల్లో ఉండే తెలుగు ప్రజలకు సంబంధించిన సంఘాల ప్రతినిధులు సైతం లోకేష్‌తో టచ్ లో ఉంటారు. అందుకే విదేశాల్లో ఎవరికైనా ఇబ్బందులు వస్తే ముందుగా గుర్తొచ్చే పేరు నారా లోకేష్. అయితే ఇప్పుడు నేపాల్ లో అల్లకల్లోలం ఉన్న నేపథ్యంలో.. అక్కడ చిక్కుకున్న ఏపీ ప్రజలను రప్పించే గురుతుర బాధ్యతను తీసుకున్నారు నారా లోకేష్. ఓ రాజకీయ భారీ బహిరంగ సభ ప్లాన్ చేసిన తర్వాత ప్రభుత్వంతో పాటు తెలుగుదేశం పార్టీలోనూ, కూటమిలోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్న లోకేష్ దూరంగా ఉండడం.. అది కూడా ప్రజల కోసమే కావడం నిజంగా అభినందించదగ్గ విషయం.

## దేశవ్యాప్తంగా అక్టోబర్‌లో ఆరంభం కానున్న ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ



**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 :**

ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)దేశవ్యాప్తంగా అక్టోబర్‌లో ఆరంభం కానుంది. దీనికి సంబంధించిన ప్రకటనను ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముగింపునకు ముందే అధికారికంగా ప్రకటించవచ్చు. ఈ విషయాన్ని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. బీహార్‌లో ఇతర చోట్ల చేపట్టిన సర్ ప్రక్రియ పై వివాదాలు ర గులుకున్నాయి. పైగా సుప్రీంకోర్టులో వ్యాజ్యాలు దాఖలు అయ్యాయి. వీటితో సంబంధం లేకుండా సర్ ప్రక్రియను తమ ఎన్నికల నిర్వహణ క్రమంలో చేపడుతారని ఎన్నికల సంఘం తెలిపింది. లోక్‌సభ ఎన్నికలు, పలు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే ఓటర్ల జాబితాల సవరణలను చేపట్టడం ఆనవాయితీగా ఉంది. ఈ ఏడాది చివరిలో బీహార్‌లో ఎన్నికలు పూర్తి కావల్సి ఉంది. వచ్చే ఏ డాది పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల సంఘం ప్రధానాధికారులు (సిఇఒ)లతో కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం కీలక సమావే శం నిర్వహించింది.ఇందులో ఓటర్ల జాబితా సవరణల విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. అన్ని నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి వి వాదాలకు తావు లేకుండా సర్ ప్రక్రియను పూర్తి చే యాల్సి ఉందని ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ మధ్యలో సర్‌ను ఆరంభించాలనే ప్రతిపాదనకు అన్ని రాష్ట్రాల సిఇఒల నుంచి సమ్మ తి దక్కింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, యుటిల లో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల సవరణ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని నిర్ణయించారు. బీహార్‌లో మాదిరిగానే అన్ని రాష్ట్రాల్లో, యుటిలలో సర్‌ను చేపట్టాలని నిర్ణయించారని అధికారులు తెలిపారు. బుధవారం సంబంధిత విషయం పై సదస్సుతో పాటు వర్క్‌షాప్ కూడా జరిగింది. ఇందులో సర్ నిర్వహణకు అవసరం అయిన మా ర్గదర్శక సూత్రాలను గురించి విశ్లేషించుకున్నట్లు తెలిసింది. రాష్ట్రాల వారీగా ఎప్పటిలోగా సర్ నిర్వహణకు అంతా సిద్ధంగా ఉన్నారనేది తెలియచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాల సిఇఒలను ఆరాతీసింది. ఇందుకు తాము ఈ నెలాఖరులోగానే క్షేత్రస్థాయిలో సర్వం సన్నద్ధం అవుతామని వారు చెప్పారు. దీనితో అక్టోబర్ మధ్యలో సర్ నిర్వహణకు రంగం సిద్ధం కావడం ఖాయం అయింది.

**క్షేత్రస్థాయిలో సరైన పత్రాలతో ఓటర్ల నమోదు**

ఓటర్ల జాబితా సవరణ విషయం అట్టడుగు స్థాయి నుంచి అన్ని వర్గాల ప్రజలను మమేకం చేసుకుంటూ సాగాల్సి ఉంటుంది. అందరికి తగు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఎటువంటి పత్రాలు రూపొందించాలి? సవరణల దశలో నిజమైన ఓటర్ల నిర్థారణ ఏ విధంగా నిర్వహించాలనే విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది. సర్ దశల్లో ప్రజలకు పంపిణి చేసే కీలక ఫారాల విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రాల వారిగా , ఆయా ప్రాంతాలలో చెల్లుబాటు అయ్యే రీతిలో ప్రజలకు ఈ ప్రక్రియ గురించి సరైన అవగావహన కల్పించాలని కూడా నిర్ణయించారు. ఓటర్ల నిర్థారణకు స్థానికంగా ఉండే సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకుంటారు. వీటిని బట్టి స్థానికతను నిర్ధారించుకుంటారు. గిరిజన ప్రాంతాలు, తీర ప్రాంతాలలో వేర్వేరుగా జారీ అయ్యే పత్రాలను లెక్కలోకి తీసుకుని వాటి ద్వారా స్థానికులను ఓటర్ల జాబితాల్లో చేరుస్తారు. అనేక ప్రాంతాలలో స్థానిక మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు, స్వయం నిర్ణయాధికారిక మండళ్లు జారీ చేసే నివాస ధృవపత్రాలను లెక్కలోకి తీసుకుంటారు. వీటి ద్వారానే ఓటర్ల జాబితా సమగ్ర స్వరూపం ఏర్పడుతుంది.

# పేదలకు అందని ఇందిరమ్మ పథకం

- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పెత్తనం ఎవరిది!
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- స్థానిక లీడర్ల ఆధిపత్యంతో అర్హులకి దక్కని లబ్ధి
- నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి




**జయభేరి, షాద్‌నగర్, సెప్టెంబర్ 11 :**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల కలలకి రూపం ఇవ్వాల్సింది. కానీ కొన్ని ప్రాంతాల్లో ఈ పథకం ఆశించిన విధంగా అమలవడం లేదని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆకాష్ మాట్లాడుతూ.. అర్హులైన పేదవాడికోసం అందించాల్సిన ఇల్లు స్థానిక శాసకుల, సీనియర్ లీడర్ల ఆధిపత్యానికి బలైపోతున్నాయని వాస్తవాలు బయటపడుతున్నాయి.ఈ పథకం ద్వారా వాస్తవమైన గృహరహితులకు ఇంటి కల నెరవేర్చాలన్న ఉద్దేశం ఉన్నా, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకుండా పలుచోట్ల పైరవీలు,పరిచయాలు,రాజకీయ సమీకరణాలు ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో అర్హత ఉన్న వారు కోలుకోలేని అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారు.అర్హత ఉన్నా పత్రాలు సమర్పించినా... మా పేర్లు లిస్ట్‌లో రావడం లేదు. కానీ అర్హత లేని వాళ్ల పేర్లు ఎలా వచ్చాయి? అంటూ పలువురు నిరాశ చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పలు రాజకీయ విశ్లేషకులు స్పందిస్తూ ...ఇందిరమ్మ పథకం నైతిక బాధ్యతతో అమలవ్వాలి. స్థానిక నేతల హస్తక్షేపం తప్పనిసరిగా నియంత్రించాలి.అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సమగ్ర పరిశీలన జరిపి పునర్విమర్శించాలని సూచిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ప్రభుత్వానికి కలెక్టర్లు, తహసీల్దార్లు, గ్రామ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా అర్హత ఉన్న గృహరహిత పేదవారిని గుర్తించి, వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది పేదల పథకం. ఇది రాజకీయంగా కాకుండా మానవతా దృష్టితో అమలవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పైరవీలకు తావు లేకుండా, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ఒక నిఖార్సైన అర్హత ఆధారిత విధానంతో ఇళ్లను కేటాయిస్తేనే ఇందిరమ్మ పథకం ఆత్మ సార్థకమవుతుందని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు . కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులకు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లో ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి నమ్మే ప్రసక్తిలో లేరని ఆకాష్‌నాయక్ పేర్కొన్నారు.




## చోరీ కేసుల నిందితుడు అరెస్ట్

- రూ 2.5 లక్షల నగదు స్వాధీనం
- నిందితుడి పై వందకు పైగా కేసులు, పలు సార్లు జైలు జీవితం

**జయభేరి, దేవరకొండ :**

గత ఏప్రిల్ నెలలో దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ నివాసి రాపోతు రమేష్ ఇంట్లో జరిగిన దొంగతనం (6 లక్షల నగదు, 2.2 తులాల బంగారం) కేసులోని నిందితున్ని అరెస్టు చేసినట్లుగా ఏఎస్పీ మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా కళ్యాణ పట్టణం చెందిన నిందితుడికి చెడు సాహసం, చెడు అలవాట్లు అయ్యాయని, జూదం, పేకాట, క్రికెట్ బెట్టింగ్ పెట్టే వాడని, నిందితుడు తాళం వేసిన ఇండ్లలో దొంగతనం చేయడం సిద్ధహస్తుడని, నిందితునిపై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సుమారు 100 పైచిలుకు కేసులు ఉన్నాయని తెలిపారు.నిందితుడు దొంగతనంలోని కొన్ని డబ్బులను ఖిల్లా పార్కులో దాచి పెట్టి వాటిని తీసుకొని వెళ్లామని దేవరకొండకు రాగ పోలీసులు అతడిని అనుమానించి పట్టుకొని అతని వద్ద ఉన్న సుమారు రెండున్నర లక్ష సొమ్మును సీజ్ చేసారని తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో ఎస్సై , సీఐ వెంకటరెడ్డి పర్యవేక్షణలో, ఏఎస్ఐలు నారాయణరెడ్డి , సిబ్బంది అందరూ ఏర్పడి దొంగతనం చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారని తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన పోలీస్ అభినందనలు తెలిపారు.



## ఈశ్వర పుత్ర యూత్ గణేష్ శోభాయాత్ర

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ గాంధీనగర్ ఈశ్వర పుత్ర యూత్ వారి గణనాథుడు దేవరకొండ పూర విధుల నుండి అంగరంగ వైభవంగా సరికొత్త రీతిలో డిజిటల్ విద్యుత్తు ఎల్ఈడి అలంకరణలో గణనాథుడునీ సర్వాంగ సుందరంగా అలంకరణలో గణనాథుని శోభయాత్ర ఈశ్వర పుత్ర యూత్ మిత్రమండలి ఆధ్వర్యంలో వైభవంగా మహిళల కోలాటాలచే చిన్నపిల్లల నృత్యాలు దేవరకొండ భక్తులు ఇలాంటి శోభయాత్ర ను మేము ఎప్పుడూ చూడలేదు అని ఆనందం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో నీల రవికుమార్, కసిరెడ్డి రవీందర్ రెడ్డి (మాజీ ఎంపిటిసి) మాడెం రాములు యాదవ్ (అడ్వకేట్), గంజి వంశీ,MD సఫీ, మాడెం మంజునాథ్, ఏలే అరుణ్ కుమార్, శ్రీనివాస చారి(కాంట్రాక్టర్), నరం దాసు పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య పురస్కారం

- తొలి గ్రహీతగా డా. చిటికెన కిరణ్ కుమార్ ఎంపిక

**జయభేరి, సిరిసిల్ల :**

తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలు అందిస్తూ కవిగా, రచయితగా, విమర్శకుడిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన సిరిసిల్ల వాస్తవ్యులైన డా. చిటికెన కిరణ్ కుమార్ ని డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య పురస్కారం తొలి గ్రహీతగా అఖిల భారత పద్మశాలి సంక్షేమ సంఘం ఎంపిక చేసింది. డా. కిరణ్ కుమార్ సాహిత్య ప్రస్థానం విస్తారమైనది.

చైతన్య స్ఫూర్తి వంటి ప్రథమ గ్రంథం, ఓ తండ్రి తీర్పు లఘు చిత్రకథ, వందలాది పత్రికలలో వెలువడిన అనేక కవితలు, వ్యాసాలు, సమీక్షలు, సంపాదకీయాలు.. ఇవి అన్నీ తెలుగు పాఠకలోకంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన కృషి గర్వకారణంగా నిలిచింది. ఈ అవార్డు, పద్మశాలి కుల భూషణులు, వేలాది లలితగీతాలు రచించిన సుప్రసిద్ధ సినీ గేయరచయిత, జాతీయ మహాకవి స్వర్గీయ డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ స్మారకార్థం సంస్థ స్థాపించింది. తెలుగు సాహిత్యానికే కాదు, సంగీత, సినీ ప్రపంచానికీ ఆయన అందించిన విలువైన కృషి ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఈ అవార్డును మొదటిసారిగా డా. చిటికెన కిరణ్ కుమార్ కి అందజేయడం తమ సంఘానికి గర్వకారణమని సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు తుమ్మ సత్యనారాయణ, సూరేపల్లి రవికుమార్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. త్వరలోనే హైదరాబాద్‌లో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో ఈ పురస్కారం ఘనంగా ప్రదానం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.



## ప్రతిరోజు జాతీయగీతం



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండల కేంద్రంలో X Road చౌరస్తాలో ప్రతిరోజు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు ఆంజనేయులు ఆధ్వర్యంలో వింజమూర్ గ్రామ వాస్తవ్యులు ఆలంపల్లి కిషన్ సహకారంతో జాతీయ జెండా ఆలపన చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ,చెట్లపల్లి ప్రసాద్, దాచేపల్లి మధు ,ఆగీరు రవి ,ఆగీరు శ్రీనివాస్ ,ఆగీరు నరేందర్ ,కొమిరిశెట్టీ వినోద్ ,నాళ్ల శివ, బచ్చు సురేష్, తేరటుపల్లి కిషోర్, కుంచకూరి రాము, వీరమళ్ల యాదయ్య ,నీలా వెంకన్న ,వూరె శ్రీనివాస్ ,విక్రమ్, సింఘ్ వెన్నం శేఖర్ ,కొప్పుల శ్రీనివాస్, మల్లారెడ్డి, సరాబు వెంకటయ్య, ఆగుతోట జంగయ్య, సిద్దె క్రిష్ణయ్య, వంగాల రమేష్ , తేరట్ పల్లి గురునాథం, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల రద్దుకై కార్మిక వర్గము ఉద్యమాలు చేయాలి


- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నల గడ్డ మల్లికార్జున్ పిలుపు




**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 11 :**

కార్మిక హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఇందుకోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్ పిలుపునిచ్చారు గజ్వేల్ లోని స్థానిక ప్రైవేటు గార్డెన్ లో జరిగిన రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం నకు హాజరై మాట్లాడుతూ కార్మికులు వారి హక్కుల కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బీజేపీ ప్రభు త్వం ఏకపక్షంగా వ్యవహరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసిందన్నారు. దీనితో కనీస వేతన హక్కు చట్టం, సమాన పనికి సమాన వేతన చట్టం, బోనస్ చట్టం, గ్రాట్యుటి, పెన్షన్, పనిభద్రత, సెలవులు ఇతర సౌకర్యాలు లేకుండా చట్టాల వల్ల కార్మికుల హక్కులు పూర్తిగా హరించివేసిందన్నారు. కార్మిక సంఘాల భేరసారాల శక్తి తగ్గించడమే కాకుండా కార్మిక సంఘాల ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు ఉద్యమించాలని అన్నారు భవిష్యత్ పోరాటాలకు కార్మిక వర్గం తరపున మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో డిసెంబర్ 2025 లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై, బడా పెట్టుబడిదారుల యాజమాన్యాలపై ఉద్యమాలు, పోరాటాలు చేయడానికి కార్మికుల హక్కులు సాధించుకోవడానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి కార్మికుడు కదిలి రావాలని కోరినారు ఈ సమావేశంలో సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య,కార్యనిర్వాహక అధ్యక్షులు దువ్వల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నాసగోని వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, యూనియన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, వెంకట్రావు, ఎస్.రవికుమార్, ఎస్.కె.సాజిద్,అల్వాల చంద్రశేఖర్ రెడ్డి, ఎ.శ్రీనివాస్,ఎ.స్వామి, జి మల్లయ్య,కె.రాజగోపాల్, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో వైద్యశిబిరం



**జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 11 :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామమైన సీతారాంపురం లో గురువారం జిల్లా ఉప ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్ నేతృత్వంలో వైద్య శిబిరం నిర్వహించి రోగులను పరీక్షించారు. చిడు వ్యాధులతో బాధపడుతున్న 36 మందికి మందులను పంపిణీ చేశారు. ఆనంతరం సీజనల్ వ్యాధులు పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమతెరణ వాదాలని, కాని నల్లపైన నీటిని మాత్రమే గాలని వెల్లడించారు. వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరం సోకిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చి వైద్య సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో దెంగ్యూ వంటి అనేక వ్యాధులకు పరీక్షలను నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, హెచ్ ఇ.ఓ.కోటిరెడ్డి .ఏ ఎ న్ ఎం. మోహన్. వెంకటరమణ. ఆశ కార్యకర్తలు నాగమణి సమ్మక్క పాల్గొన్నారు.

## మండల మహాసభను విజయవంతం చేయాలి



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 11:**

ఈనెల 12న కల్లుగీత కార్మిక సంఘం 9 వ మండల మహాసభను తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామ్ మూర్తి గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధాన డిమాండ్లతో సభ నిర్వహిస్తున్నట్లు ఇట్టి సమావేశానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు గౌడ్ ,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాగిరు కృష్ణయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క గీత కార్మికుడు సైనికుని వలె వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

## కూలిన కల్వర్టు వద్ద ఆర్ అండ్ బి హెచ్చరిక బోర్డులు

- వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం డిమాండ్




**జయభేరి, వెంకటాపురం :**

వెంకటాపురం - చర్ల ప్రధాన రహదారిపై రామచంద్రపురం ఆంజనేయస్వామి గుడి గుట్ట సమీపంలో ఉన్న స్లాబ్ కల్వర్టు దెబ్బతినడంతో, ఆర్&బి శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. మండల సిపిఎం కార్యదర్శి జ్ఞానం వాసు గురువారం కూలిన కల్వర్టును పరిశీలించి, అధిక లోడ్ ఇసుక లారీలు కారణంగా కల్వర్టులు బలహీనపడి కూలిపోతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.

వెంటనే ప్రత్యేక డైవర్షన్ ఏర్పాటు చేసి, కొత్త కల్వర్టు నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వెంకటాపురం - చర్ల - భద్రాచలం రహదారి ఇసుక లారీల రాకపోకలతో పూర్తిగా ధ్వంసం కావడం, చల్లవాగు, రాళ్లవాగు వర్షాలతో రాకపోకలు అనేకసార్లు స్తంభించాయని గుర్తు చేశారు.

యాకన్నగూడెం వద్ద రాళ్లవాగు వంతెన కూడా దెబ్బతిన్నదని, ఎస్‌హెచ్ 12 రహదారి పునరుద్ధరణకు రూ.100 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు మంజూరు చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఇసుక లారీల రాకపోకలను అడ్డుకొని ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 11:**

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నేడు తెల్లవారుజామున మృతిచెందిన పరకాల మాజీ జెడ్పీటీసీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలివేరు మొగిలి పార్థివదేహాన్ని వారి స్వగ్రామమైన వెంకటాపూర్ గ్రామంలో సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే మొగిలి అకాల మరణం చాలా బాదాకరమని మాజీ ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. మొగిలి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మురికికూపంలో వినాయకుడి విగ్రహాలు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

అత్యంత వైభవంగా హైదరాబాద్‌లో గణపతి శోభా యాత్ర, లక్షలాదిగా గణేష్ విగ్రహాల నిమజ్జనం ఈనెల 6వ తేది ముగిసింది. హుస్సేన్ సాగర్‌లోకి భారీ గణనాథుల విగ్రహాలు, ప్రతీ ఇంట్లో పూజించిన చిన్న విగ్రహాలను భక్తిశ్రద్ధల తో ఊరేగింపుగా తెచ్చి గంగమ్మ ఒడికి సాగనంపారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది. కానీ తాజాగా హుస్సేన్ సాగర తీరంలో ముక్కలుగా, చెత్తకుప్పలో పడిఉన్న గణపతి విగ్రహాలు కలచివేస్తున్నాయి. 11రోజులపాటు నిష్టగా వినాయకుడిని పూజించి, స్వామికి చిన్న లోటు జరగకుండా నైవేధ్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇప్పుడు హుస్సేన్ సాగరతీరంలో వినాయకుడి విగ్రహాలు మురికి కూపంలో పడి ఉన్నాయి. చుట్టూ చెత్త, డప్పింగ్ యార్డ్ ను తలపించేలా, వ్యర్థాల మధ్య గణపతి విగ్రహాలు విసిరివేసినట్లుగా పడివున్నాయి. ఇన్నాళ్లు పూజించి నిమజ్జనం తరువాత గణపతికి తీరని అవమానం చేస్తున్నామా అనే వాదనలకు బలం చేకూరుతుంది.హైదరాబాద్ నగర వ్యాప్తంగా లక్షా నలభైవేల మండపాలు ఏర్పాటు చేశారు. వినూత్నంగా విగ్రహాలు, ఎత్తైన విగ్రహాలు, అందమైన ఆకృతిలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. కానీ దాదాపు ఎక్కవశాతం మండపాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలే. ఇప్పుడు అవే విగ్రహాలు నిమజ్జనం తరువాత ముక్కలుగా హుస్సేన్ సాగర్ ఒడ్డున పడిఉన్నాయి. చెత్త కుప్పలో ఇష్టదైవాన్ని విసిరేసినట్లుగా పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. మన వీధిలో, కాలనీలో భక్తిశ్రద్ధలతో మొక్కిన గణపతికి ఇప్పుడు ఈ దుస్థితేంటనే ప్రశ్నలు ఆలోచింపజేస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగవు, వాటివల్ల సాగర్ లో కాలుష్యం తప్పదు. ఇవన్నీ తెలిసినా, మీడియా ద్వారా విపరీతంగా ప్రచారం చేస్తున్నా, మార్పు మాత్రం అంతంత మాత్రమే. ఫలితం ఇదిగో ఇలా బొజ్జగణపతికి భక్తి రూపంలో మనం చేస్తున్నది తీరని పాపం కాదా..? పవిత్రంగా పూజించి ఇలా అపవిత్రంగా విసిరేస్తామా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మట్టి విగ్రహాలు ప్రతీ మండపంలో ఏర్పాటు చేస్తే, ప్రతీ ఇంట్లో మట్టి విగ్రహాలను మాత్రమే పూజిస్తే.. గణేష్ నిమజ్జనం తరువాత హుస్సేన్ సాగర తీరాన ఈ హృదయవిదారక దృశ్యాలు ఉండవు. దేవ దేవుడికి అవమానం జరగదు. మట్టి విగ్రహాలు సాగర్ లో నిమజ్జనం చేసిన కొద్దిసేపటికే కరిగిపోతాయి. కొత్త మట్టి సాగర్ గర్భంలోకి చేరుతుంది. కొత్త మట్టితో నీటి శుద్ధి జరుగుతుంది. భరించలేని కంపుతో హుస్సేన్ సాగర్ వద్ద సందర్శకులు ఇబ్బందులు పడే పరిస్థితులను దూరం చేయవచ్చు. ఇలా అన్నీ తెలిసినా, ఆచరణలో మాత్రం లైట్ తీసుకోవడం వల్ల కెమికల్ కలగలసిన విగ్రహాలతో నీటి కాలుష్యం ప్రతీ ఏడాది పెరిగిపోతోంది.విగ్రహాలు అందంగా ఉంటే సరిపోతుందా, నిమజ్జనం తరువాత ఆ విగ్రహాల దుస్థితి ఏళ్లతరబడి చూస్తున్నాం కానీ మార్పు కోసం ప్రయత్నం చేయడంలో అదే నిర్లక్ష్యం కొనసాగిస్తున్నాం. జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ గొంతెత్తి నినదిస్తున్నాం కానీ నిమజ్జనం తరువాత నీకు అవమానం జరగదు వినాయకా అని చెప్పలేకపోతున్నాం. ఇలాంటి దృష్యాలు చూసినప్పుడైనా, మన ఇంటి వినాయకుడికి మురికి కూపంలో జరుగుతున్న అవమానం యాదికి రావాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. ప్రతీ ఒక్కరూ వినాయకుడి జై కొట్టేలా వచ్చే ఏడాదైనా మార్పు తేవాలని బొజ్జగణపయ్యను వేడుకుందాం.

## ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపు..



**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 11:**

ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. ఓ వైపు బెయిల్.. మరో వైపు ఆర్డర్‌పై స్టే కోరుతూ హౌస్ మోషన్ పిటిషన్ దాఖలయ్యాయి. మరో వైపు లిక్కర్‌స్కామ్‌లో సిట్ దర్యాప్తు వేగవంతం చేసింది. తాజాగా హైదరాబాద్, విశాఖపట్నంలో ఏకకాలంలో సిట్ సోదాలు నిర్వహించింది. నర్రెడ్డి సునీల్‌రెడ్డి నివాసంలో సిట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సునీల్‌రెడ్డికి చెందిన 10 కంపెనీల్లో సోదాలు చేశారు. బంజారాహిల్స్ సాగర్ సొసైటీ స్నేహ హౌస్‌లో సోదాలు జరిపారు సెట్ అధికారు.

## ఎండ లేకపోతే వర్షమే వర్షం




**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

ఐఐటీ భువనేశ్వర్‌కు చెందిన స్కూల్ ఆఫ్ ఎర్త్, ఓషన్‌క్లైమేట్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ సందీప్ పట్నాయక్ ఈ అంశంపై కీలక విషయాలు వెల్లడించారు. దేశంలో సంభవిస్తున్న విపత్తులకు వాతావరణ మార్పు.. ఒక కారణం మాత్రమేనని అన్నారు. నగరాల్లో సరైన ప్రణాళిక లేకపోవడం, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడం, మితిమీరిన కాంక్రీట్ వాడకం వంటివి తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నాయని వివరించారు. వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేక, నగరాలు తేలికగా ముంపునకు గురవుతున్నాయని ఆయన తెలిపారు. రుతుపవనాల కాలంలో ఈ ఏడాది దేశవ్యాప్తంగా వర్షపాతంలో నాటకీయమైన మార్పులు కనిపించాయని పట్నాయక్ పేర్కొన్నారు. పాశ్చాత్య అవాంతరాల కారణంగా జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉత్తరాఖండ్, బీహార్ రాష్ట్రాల్లో భారీ వరదలకు ఏకంగా గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయి వందల మంది గల్లంతయ్యారు. దీనికి పూర్తి విరుద్ధంగా, గంగా మైదాన ప్రాంతాలు జూన్‌లో ఒక్క వానచినుకు పడక ఎండిపోయాయి. మధ్య భారతదేశం మాత్రం భారీ వర్షాలతో తడిసిముద్దయింది. హిమాలయ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా నీరు ఎక్కువగా ఆవిరై, వాతావరణంలో తేమ పెరుగుతోందని పట్నాయక్ వివరించారు. దీనివల్ల మేఘాలు దట్టంగా మారి, బరువెక్కి కుండపోత వర్షాలుగా కురుస్తున్నాయని, ఇవే కొండచరియలు విరిగిపడటానికి కారణమవుతున్నాయని తెలిపారు. అంతేకాదు, బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడన వ్యవస్థ, రుతుపవనాలు కలిసి పర్వత ప్రాంతాల్లో గాలుల దిశను మార్చివేస్తున్నాయని, ఈ కారణంగానే కేరళలో కొండచరియలు విరిగిపడి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆయన విశ్లేషించారు.

# క్వార్టర్ల కేటాయింపులో అధికారుల మాయ..!

- సింగరేణి క్వార్టర్.. అవుటర్స్ అడ్డా..
- ఏళ్ల తరబడి తీష్ట
- రెంట్ చెల్లించకుండా సంస్థకి పంగనామం పెడుతున్న వైనం
- అద్దె వసూళ్లను పట్టించుకోని అధికారులు
- సంస్థను నట్టేట ముంచుతున్న అధికారులు
- కిరాయి వసూలుపై ఏరియాలో నిర్లక్ష్యం
- మొండి బకాయి దారులకు స్పెషల్ కేటగిరి ఏలా..?
- సీఎండి యాక్షన్ కోసం ఎదురుచూ పులు




**జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం:**

చెమట చుక్కలు చిందిస్తూ సంస్థ ప్రగతి కోసం కష్టించి పనిచేస్తున్న కార్మికులకు సంస్థ కేటాయించే క్వాటర్లు దక్కడం లేదు. అన్నీ ఉన్న అల్లుడి నోటిలో శని అన్న చందంగా ఇక్కడి కార్మి కుల పరిస్థితి నెలకొంది. అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగి చేసేదేం లేక అద్దె ఇంట్లో ఉంటున్న కార్మికులు ఎందరో ఉన్నారు. కానీ ఇక్కడ అధికారంలో ప్రసన్నం చేసుకుంటే మాత్రం బయట వారికి గంటలోనే సింగరేణి క్వాటర్స్ కేటాయింపు జరుగుతుంది. క్వాటర్స్ కేటాయింపులు అధికారుల మా యాజాలం నెలకొందని కార్మిక నేతలు ఆరోపిస్తున్నారు.

**సింగరేణి క్వార్టర్.. అవుటర్స్ అడ్డా..**

క్వాటర్స్, అద్దె, బకాయిలు ఈ పదాలు వింటుంటే సింగరేణి కార్మికుల కడుపుతరుక్కుపోతున్నది. కాయా కష్టం చేసి, రక్తాన్ని చెమటగా మార్చి నల్ల బంగారు సూర్యుల కంటే, మణుగూరు ఏరియాలో సింగరేణి క్వాటర్స్ ను ప్రైవేట్, అధికారులు, అవుటర్స్ కు క్షణాల్లోనే ఇక్కడి అధికారులు కేటాయిస్తున్నారు. కార్మికుల కంటే బయట వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మరోవైపు వారి నుండి అద్దె బకాయిలను వసూలు చేయాల్సిన అధికారులు. అద్దె వసూలు అంశాన్ని పూర్తిగా మరిచిపోయి సింగరేణి సంస్థను నట్టేట ముంచుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఏరియా క్వార్టర్స్ లో కాంట్రాక్టర్లకు, జర్నలిస్టులకు, వివిధశాఖల ప్రభుత్వ అధికారులకు, మాజీ ప్రజాప్రతి నిధులకు క్వార్టర్లు మంజూరు చేశారు. ఏళ్ల తరబడి వారు సింగరేణి క్వార్టర్స్ లో తిష్ట వేసి ఉంటున్నారు. అయితే అందులో 90% పైగా అద్దె చెల్లించకుండా దర్జాగా ఆ క్వార్టర్లలో నివసిస్తూ కంపెనీకి పంగనామం పెడుతున్నారు. కనీసం వారి వద్ద నుంచి అద్దె వసూలు చేయాలని ఇంకిత జ్ఞానం లేకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం పై ఎన్నోపత్రికల్లో, టీవీలలో కథనాలు ప్రసారమై నప్పటికీ ఏరియా అధికార ప్రతినిధి కంటితుడుపు చర్యలు చేపట్టారే తప్ప చర్యలు తీసుకోకుండా సింగరేణి ఉన్నత అధికారులు నివాసం ఉండే సి టైప్ బంగ్లాస్ ఏరియాలో కూడా బయట వ్యక్తులకు అధికారులు ఎలా క్వాటర్లను కేటాయించారని, పలువురుప్రశ్నిస్తున్నారు.అధికారులు అవుటర్స్ కి మాత్రం ఎందుకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నారో? అసలు లొసుగు ఏమిటో? ఏమైనా చేతివాటం, దావతుల వాటం వల్లనో అని కార్మికులు, నాయకులు బహిరంగంగా కామెంట్లు చేయడం కొసమెరుపు. మరోవైపు కంపెనీ సదుద్దేశంతో ఇచ్చినప్పటికీ అద్దె చెల్లించకుండా కంపెనీకి పంగనామం పెట్టే వారిపై తక్ష ణ చర్యలు తీసుకొని బకాయి లను ఒకేసారి వసూలు చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**సిఅండ్ఎండి సార్ స్పందించాలి**

సింగరేణి సంస్థ అభివృద్ధి పురోగతి కోసం అనేక చర్యలు చేపడుతూ కార్మికులసంక్షేమం, సంస్థ భవిష్యత్తు కోసం అన్ని విభాగాలను, అన్ని శాఖలను ప్రక్షాళన చేస్తున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏరియాలో క్వార్టర్స్ కేటాయింపుల పై దృష్టి సాధించాలని, అర్హులైన కార్మికులకు సింగరేణి క్వార్టర్స్ ను కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని, తక్షణమే అద్దె బకాయిలను వసూలు చేయించేలా చర్యలు తీసుకోవాలని, సంస్థ కు ఇప్పటివరకు బకాయిపడిన వారిపైన స్థానిక అధికారులు బకాయిల వసూలు చేసే విధంగా ఆదేశించాలని, మొండి బకాయిదారు లపై న్యాయపరమైన చర్యలు సైతం తీసుకోవాలని కార్మికులు కార్మిక వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే క్వాటర్స్ కేటాయింపుతో పాటు, అద్దె బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల భరతం పట్టాలని కార్మికులు, కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తాం

- యూరియా అడిగిన రైతులపై కేసులా? చేతనైతే ఇప్పించండి
- రాత్రి, పగలు సొసైటీల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు
- యూరియా కోసం గోస పడుతున్న రైతు ఉసురు తాకుతది
- చల్లా ధర్మారెడ్డి



**జయభేరి, పరకాల, సెప్టెంబర్ 11:**

రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎఫ్ జే గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులపక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప ఆచరణలో పనులు చేయడం లేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచకుండా వారిని కష్టాలపాలు చేస్తున్నదన్నారు. వ్యవసాయం చేయాల్సిన అన్నదాతలు రాత్రి, పగలు తేడా లేకుండా సొసైటీల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ఈ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లైనా లేదన్నారు. మా బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు యూరియా అందుబాటులోకి వచ్చేదాక ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. యూరియా ఏదని అడిగిన అన్నదాతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులను కించపరిచేలా మాట్లాడుతున్నారని ,యూరియా కొరత లేదని సమస్యను పక్కదోవ పట్టించడం ముఖ్యమంత్రి అసమర్థతకు నిదర్శనమన్నారు. యూరియా కోసం గోస పడుతున్న రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పకుండా తాకుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేలా గోబెల్స్ ప్రచారం చేస్తున్నదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు చెబుతూనే అదే ప్రాజెక్ట్ నుంచి నీళ్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఘోష్ కమిషన్‌తో కాంగ్రెస్ పార్టీ రిపోర్ట్ తయారు చేయించి, దాని ఆధారంగా కేసీఆర్‌పై సీబీఐ విచారణ చేయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై, శంకుస్థాపన చేసిన పనులకే మళ్ళీ శంకుస్థాపన చేసే పనిలో ఉన్నారు తప్ప కొత్తగా చేసిందేమిలేదు. అర్థరాత్రి రైతులు సొసైటీలకాడ ఇంత గోస పడుతుంటే ఎమ్మెల్యే ఎక్కడ పోయారని ప్రశ్నిస్తున్న. యూరియా అడిగినవారిపై కేసులు పెట్టడం కాదు వారివద్దకు వచ్చి యూరియా ఇప్పించు నీకు చేతనైతే. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా

- అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు
- గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంతో పాటు గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో కమలాపూర్ నుండి పెద్దాపూర్ వరకు రూ.20 లక్షలు, ఎస్ యం కొత్తపల్లి నుండి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.100 లక్షలు, గొర్లవీడు గ్రామంలో జడ్పీ రోడ్డు నుండి మల్లయ్యపల్లి వరకు రూ.20 లక్షలు, ట్రాన్స్ఫార్మర్ నుండి మొరంచవాగు వరకు రూ.20 లక్షలు. గణపురం మండలం రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గ్రామ దాతల సహకారంతో సుమారు రూ.2 లక్షల 50 వేల వ్యయంతో 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. కాగా, సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎక్కడైతే శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటాయో, అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నట్లు తెలిపారు. దొంగతనాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, నిందితులను తొందరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. గొర్లవీడు గ్రామస్తులు దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి విషయమన్నారు. అన్ని గ్రామాల ప్రజలు కూడా ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.



## చంద్రగ్రహణం దెబ్బకు నలుగురు ప్రధానులు ఔట్

**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 11:**

నేపాల్‌లో సామాన్యుల ఆందోళనలు దేశం మొత్తాన్ని అల్లాడించాయి. యువతరం ఆవేశం ముందు.. కాకలు తీరిన రాజకీయ నాయకుల ఎత్తులు చిత్తయ్యాయి. అయితే, కేవలం నేపాల్ మాత్రమే కాదు, ఫ్రాన్స్, జపాన్, థాయ్‌లాండ్ వంటి దేశాల్లోనూ ఇదే పరిస్థితి. అయితే, రెండు రోజుల వ్యవధిలోనే నాలుగు దేశాలకు చెందిన ప్రధాన మంత్రులు పదవీచ్యుతులయ్యారు. కానీ, దీనికి కారణం చంద్రగ్రహణం అంటూ సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది.ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతోన్న రాజకీయ పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. సోషల్ మీడియాపై నిషేధం విధిస్తూ నేపాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చివరకు ఆ దేశాన్ని కుదిపేస్తోంది. ఆ దేశ ప్రధాన మంత్రి కేపీ శర్మ ఓలీ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు, ఫ్రాన్స్‌లోనూ 'బ్లాక్ ఎవ్విరిథింగ్' ఉద్యమం క్రమంగా ఉద్ధృతమవుతోంది. ఆ దేశ ప్రధాని ఫ్రాంకోయిస్ బేరోపై విపక్షాలు తీసుకొచ్చిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఆయన సోమవారం నాడు పదవి నుంచి తప్పుకున్నారు. ఇక, థాయ్‌లాండ్, జపాన్ ప్రధానులు షిన్‌వత్రా, షిగేరు ఇషిబాలు కూడా రాజీనామాలు చేశారు. జపాన్ పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కూటమి ఓటమి చవిచూసి బలం కోల్పోయింది. దీంతో ఇషిబా రాజీనామా చేయాలనే ఒత్తిడి సొంత పార్టీ నుంచే ఎదురవవడంతో ఆయన తప్పుకున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే నాలుగు దేశాల ప్రధానులు రాజీనామా చేయడంతో ఇదంతా ఆదివారం నాడు సంభవించిన చంద్రగ్రహణం ప్రభావం అని సోషల్ మీడియాలో తెగ వైరల్ చేస్తున్నారు.ప్రముఖ వ్యాపారవేత్త హర్షగోయెంకా ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టిన ఓ పోస్ట్ చర్చనీయాంశమైంది. 'చంద్రగ్రహణం ప్రభావంతో గత రెండు రోజుల్లోనే జపాన్, ఫ్రాన్స్, నేపాల్, థాయ్‌లాండ్ ప్రధానులను జనం ఇంటికి సాగనంపారు.. అందరి చూపు త్వరలోనే ఏర్పడబోయే సూర్యగ్రహణం మీదే ఉంది.. తదుపరి రాజీనామా ఓ పెద్ద కాషాయ నేతదే కావచ్చు' అని అంటూ ట్వీట్ చేశారు. ఆయన చేసిన ట్వీట్ పరోక్షంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసినట్టు ఉంది. ఈ ట్విట్‌పై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ ''ఆ వ్యక్తి మోదీ కావచ్చు'' అని రిప్లయ్ ఇచ్చాడు.'నారింజ పండు పూర్తిగా పక్వానికి వచ్చి తనకు కేటాయించిన విధిని నెరవేర్చిన తర్వాత అది కొమ్మ నుంచి విడిపోయి అస్తమించే సూర్యుడిలా "చంద్రుని"పై తన కాంతిని ప్రసరింపజేస్తుంది... అప్పటి వరకు అందరూ చేదు "ఆకుపచ్చ" రసాన్ని తాగి, తీపి నారింజ రసం అమృతాన్ని తాగాలనే ఆశతో సూర్యుడిని పూజిస్తారు.. తర్వాత జై శ్రీరామ్ అంటారు'' అని ఓ నెటిజన్ కామెంట్ పెట్టారు.'జ్యోతిష్కులు అంచనాలు కంటే చంద్రుడు రాజీనామాలతో బిజీగా ఉన్నట్లు కనిపిస్తోంది... సూర్య గ్రహణం నిజంగా "నారింజ రంగు" ఉన్నదానిని లక్ష్యంగా చేసుకుంటే, సూర్యగ్రహణాన్ని చూడటానికి అద్దాలు సరిపోవు మనకు పాప్‌కార్న్ కూడా కావాలి' అని ఇంకొక యూజర్ పోస్ట్ పెట్టడం గమనార్హం. అయితే, ప్రధాని మోదీకి వచ్చే 17తో 75 ఏళ్లు పూర్తవుతుండటంతో బీజేపీ వయసు నిబంధనల ప్రకారం ఆయన పదవి నుంచి తప్పుకుంటారని సోషల్ మీడియాలో తెగ ప్రచారం చేస్తోన్న సంగతి తెలిసిందే.



# ‘మిరాయ్’లో సర్‌ప్రైజ్ చేయనున్న పాన్ ఇండియా స్టార్

తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రలలో రూపొందిన ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ ‘మిరాయ్’ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై మంచి హైప్ క్రియేట్ కాగా, బుకింగ్స్ కూడా దానికి తగ్గట్టుగానే జరిగాయి.అయితే విడుదలకు కొన్ని గంటల ముందే ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ‘మిరాయ్’లో రెండు స్పెషల్ సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని హీరో తేజ సజ్జా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ప్రకటించారు. దీంతో ఎవరు క్యామియో చేస్తారు? అనేది ప్రేక్షకుల్లో పెద్ద చర్చగా మారింది. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, రవితేజ పేర్లు వినిపించినా.. తాజాగా ప్రభాస్ పేరు హాట్ టాపిక్‌గా మారింది. తేజ సజ్జా ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ..“మిరాయ్ కొన్ని గంటల్లో మీ ముందుకు రాబోతోంది. పెద్ద మనసు కలిగిన ప్రభాస్ గారికి కృతజ్ఞతలు. బిగినింగ్ లో రెబలియస్ సర్‌ప్రైజ్ మిస్ అవ్వకండి” అని పేర్కొన్నారు. అదే సమయంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ కూడా “రాజు అంటే రెబలేరా.. రెబల్ అంటే రాజేరా.. మిరాయ్ బిగినింగ్ మిస్ కాకండిరా”* అంటూ ట్వీట్ చేయడంతో ప్రభాస్ అంశంపై క్లారిటీ వచ్చేసింది. ప్రస్తుతం సినీ అభిమానులు ప్రభాస్ సినిమాలో స్పెషల్ క్యామియో చేశారా? లేక వాయిస్ ఓవర్ అందించారా? అని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఏదేమైనా ప్రభాస్ ఫ్యాక్టర్ ‘మిరాయ్’కు అదనపు బలాన్ని ఇస్తుందనే నమ్మకం ఫ్యాన్స్‌లో కనిపిస్తోంది. మరి రెబల్ స్టార్ పాత్ర ఏంటనేది కొన్ని గంటల్లోనే తెలియనుంది.ఇక ప్రభాస్ విషయానికి వస్తే ఆయన ఇప్పుడు పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ది రాజా సాబ్ చిత్రంతో సంక్రాంతికి పలకరించనున్నాడు. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# క్రిష్ దర్శకత్వంలోనే ‘ఆదిత్య 999’



సక్సెస్ వెంట పరిగెత్తడం బాలకృష్ణకు మొదట్నుంచీ లేదు. ట్రాక్ రికార్డ్ చూసి అవకాశం ఇవ్వడం ఆయనకు చేతకాదు. ఒక్కసారి మాట ఇస్తే, ఇక చేసేసినట్టే. దర్శకుడెవరైనా సరే.. సరెండర్ అయిపోవడమే ఆయనకు తెలుసు. బాలయ్య కెరీర్‌ని ఆసాంతం పరిశీలిస్తే అది నిజమని ఎవరైనా ఒప్పుకుంటారు. బాలకృష్ణ నటించిన ‘అఖండ 2 - తాండవం’ డిసెంబర్‌లో విడుదల కానున్నది. నెక్ట్స్ మలినేని గోపీచంద్ దర్శకత్వంలో బాలయ్య సినిమా చేస్తారు. దసరాకు ఆ సినిమా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆ సినిమాతోపాటు సమాంతరంగా ‘ఆదిత్య 999’ను కూడా బాలకృష్ణ పూర్తి చేస్తారని, దాన్ని క్రిష్ డైరెక్ట్ చేస్తారని గతంలో వార్తలొచ్చాయి. మరి ‘ఘాటి’ ఫలితం తర్వాత కూడా క్రిష్‌కు బాలయ్య అవకాశం ఇస్తారా? అనేది ఫిల్మ్ వర్గాల్లో నెలకొని ఉన్న ప్రశ్న. అయితే.. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకోవడం బాలయ్యకు తెలీదు. ‘ఘాటి’ రిజల్ట్‌కు ముందే క్రిష్‌కు ఆయన మాటిచ్చేశారు. ఇచ్చినమాటకు కట్టుబడి ‘ఆదిత్య 999’ను ముందుకు తీసుకెళ్లబోతున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ సినిమాకు కథ బాలకృష్ణే సమకూర్చారు. ఇప్పటికే క్రిష్, బాలయ్యల మధ్య కథా చర్చలు నడిచాయి. డైలాగ్ వెర్షన్ మినహా స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయ్యిందట. ఇక ముందుకెళ్లడమే తరువాయి. బాలకృష్ణ 100వ చిత్రం ‘గౌతమీ పుత్ర శాతకర్ణి’ని అద్భుతంగా మలిచి బాలయ్యకు మెమరబుల్ హిట్ ఇచ్చారు క్రిష్. ఆ తర్వాత ఎన్టీఆర్ బయోపిక్‌లతో వచ్చిన వీరిద్దరూ ఆడియన్స్‌ని మెప్పించలేకపోయారు. ‘ఆదిత్య 999’తో నాలుగోసారి రాబోతున్నారు. ఈ సారి కచ్చితంగా హిట్ కొట్టాలనే సంకల్పంతో ఉన్నారట క్రిష్. దసరాకు ఈ సినిమాను ప్రకటించే అవకాశం ఉంది.



# హీరోయిన్.. హీరో క్రేజ్..

భారతీయ సినిమాల్లో అత్యంత క్రేజ్ హీరోయిన్ శ్రియ శరణ్. తెలుగు, తమిళం, హిందీ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఆమె పాన్‌ఇండియా సినిమా అంతటా అభిమానులను సంపాదించుకుంది. 1982లో జన్మించిన శ్రియ శరణ్ 2001లో తెలుగు చిత్రం ఇష్టంతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. సంతోషం, శివాజీ: ది బాస్, నేనున్నాను వంటి హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. నటనతో పాటు, శ్రియ శిక్షణ పొందిన కథక్ నృత్యకారిణి. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చింది. 2024 నాటికి, శ్రియ శరణ్ దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా మారింది. ఆమె ఒక్కో చిత్రానికి రూ. 34 కోట్ల మధ్య తీసుకుంటుందని సమాచారం. ఆమె బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు ద్వారా సంపాదిస్తుంది. నివేదికల ప్రకారం ఆమెకు రూ. 80 కోట్లు ఆస్తులు ఉన్నాయట. శ్రియ తన భర్త, రష్యన్ టెన్నిస్ క్రీడాకారుడు, వ్యవస్థాపకుడు ఆండ్రీ కోస్చీవ్, కుమార్తె రాధతో కలిసి ముంబైలో ఉంటుంది. శ్రియ శరణ్ గ్యారేజీలో అత్యంత విలాసవంతమైన కార్లు ఉన్నాయి, వాటిలో రూ. 65 లక్షల విలువైన ఆడి A6, రూ. 1 కోటి విలువైన మెర్సిడెస్‌బెంజ్ GLE, రూ. 12 లక్షల విలువైన ఫోర్డ్ ఎకోస్పోర్ట్, రూ. 1.7 కోట్ల విలువైన BMW 7 సిరీస్ ఉన్నాయి. మిరాయ్ చిత్రంలో కీలక పాత్రలో నటించింది.



# హీరోయిన్ హన్సికకు షాక్..

ప్రముఖ నటి హన్సిక మోత్వానీకి బాంబే హైకోర్టు షాక్ ఇచ్చింది. తనపై నమోదైన గృహహింస కేసును కొట్టివేయాలంటూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. నటి సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య ముస్కాన్ నాన్సీ జేమ్స్ ఫిర్యాదుతో హన్సికతో సహా ఆమె తల్లిపై 2024 డిసెంబర్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. తనను వేధింపులకు గురి చేస్తున్నారని హన్సిక సోదరుడు భార్య ముస్కాన్ బాంబే పోలీసులకు ఫిర్యాదు చేరశారు. వాస్తవానికి ప్రశాంత్ మోత్వానీ, టీవీ నటి అయిన ముస్కాన్ 2020లో పెళ్లి చేసుకున్నారు. కొద్దిరోజుల వారి మధ్య అభిప్రాయ భేదాలు రావడంతో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే ముస్కాన్ భర్త ప్రశాంత్‌తో పాటు హన్సిక, అత్త జ్యోతిలపై గృహహింస కింద పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్తవారింట్లో వేధింపులకు గురి చేస్తున్నారని.. తనకు రూ. 20లక్షల నగదుతో పాటు విలువైన గిఫ్ట్స్ ఇవ్వాలని హన్సిక వేధింపులకు గురి చేసిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ముస్కాన్ ఫిర్యాదు మేరకు హన్సికతో పాటు మిగతా కుటుంబీకులపై పోలీసులు గృహహింస కింద కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో హన్సిక జ్యోతిలకు ముంబయి సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత తమపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన కోర్టు ముస్కాన్‌కు నోటీసులు జారీ చేసింది. పెళ్లి సమయంలో తన సోదరుడు వెడ్డింగ్ ప్లానర్‌కు రూ. 27లక్షలు ఖర్చు చేశాడని.. విడాకులు తీసుకుంటున్నందున ఆ డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు ముస్కాన్ జేమ్స్ తనను లక్ష్యంగా చేసుకొని కేసు పెట్టిందని హన్సిక పేర్కొంది.

# అనుకున్నదొక్కటీ అయ్యిందొక్కటి..!

## ఎలిమినేషన్‌లో ఊహించని ట్విస్ట్.. మొదటి వారం బయటకు వచ్చేది ఆమె..



బిగ్ బాస్ సీజన్ 9లో ఊహించని మలుపులు జరుగుతున్నాయి. ఈ సారి సీజన్ లో కామనర్స్, సెలబ్రెటీలు సపరేట్ చేశారు. ఇప్పటికే హౌస్ లో ఐదుగురు సామాన్యులుతొమ్మిది మంది సెలబ్రెటీలు హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. కాగా సామాన్యులను ఓనర్లుగా, సెలబ్రెటీలు టెనెంట్స్ గా డివైడ్ చేశారు నాగ్. ఇక మొదటి రోజు నుంచి రెండు టీమ్స్ మధ్య గేమ్ మంచి రసవత్తరంగా సాగుతుంది. కాగా మరో రెండు రోజుల్లో ఈవారం పూర్తి కానుంది. దాంతో హౌస్ నుంచి మొదటి వారం ఎవరు ఎలిమినేట్ అవుతారని ప్రేక్షకులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈసారి మొదటి వారమే ఎలిమినేట్ అయ్యే అవకాశం చాలా మందికి ఉంది. కాగా ఈ వారం నామినేట్ అయిన వారికి ఓటింగ్స్ మాత్రం ఊహించని విధంగా వస్తున్నాయి.

ఈ వారం నామినేషన్స్ లో ఉన్నది శ్రష్ఠి వర్మ, ఫ్లోరా షైనీ, రీతూ చౌదరి, సంజనా గల్రానీ, తనూజా గౌడ, సుమన్ శెట్టి, రాము రాథోడ్, డీమన్ పవన్, ఇమ్మానుయేల్. వీరిలో ఒకరు హౌస్ నుంచి మొదటి వారం బయటకు వెళ్లనున్నారు. అయితే అందరూ సుమన్ శెట్టి హౌస్ నుంచి బయటకు వెళ్లే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి అని అనుకున్నారు. ఆయన మొదటి రోజు నుంచి చాలా సైలెంట్ గా ఉంటున్నారు. ఎక్కడా పెద్దగా కనిపించడం లేదు. దాంతో ఆయనే ఈసారి ఎలిమినేట్ అయ్యేది అని అంతా భావించారు. కానీ ఇక్కడే ట్విస్ట్ ఉంది. ఊహించని విధంగా సుమన్ శెట్టికి ప్రేక్షకుల నుంచి మద్దతు వస్తుంది. ఓటింగ్ లో ఆయన టాప్ ఉన్నారు. ఓటింగ్ ప్రకారం చూసుకుంటే సుమన్ శెట్టి ఈ వారం హౌస్ నుంచి బయటకు వెళ్లారు. అలాగే సీరియల్ బ్యూటీ తనూజా గౌడ కూడా ఓటింగ్ లో టాప్ ఉంది. అలాగే ఇమ్మానుయేల్ కూడా ఓటింగ్ లో దూసుకుపోతున్నాడు. మనోడికి కూడా బాగానే సపోర్ట్ చేస్తున్నాడు ఆడియన్స్. డిమాన్ పవన్, సంజన, రాము రాథోడ్ కు కూడా ఓకే ఓటింగ్ పర్లేదు ఎలిమినేషన్ నుంచి తప్పించుకునే ఛాన్స్ ఉంది. అయితే ఊహించని విధంగా రీతూ చౌదరికి తక్కువ ఓట్లు పడుతున్నాయి. ఆమె కంటే ఫ్లోరా షైనీ, శ్రష్ఠి వర్మకు తక్కువ ఓట్లు పడుతున్నాయి. చూడబోతే ఫ్లోరా షైనీ, శ్రష్ఠి వర్మ ఇద్దరిలో ఒకరు హౌస్ నుంచి బయటకు వచ్చేలా ఉన్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com